మంగళవారం । తెలంగాణ
23 జూన్ 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

హుస్నాబాద్ మండల అధ్యక్షుడిగా వెన్న రాజు నియామకంపై హర్షం

హుస్నాబాద్ జూన్ 22 (నినాదం):

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వెన్న రాజు నియామకం పట్ల గాంధీనగర్ గ్రామ సర్పంచ్, హుస్నాబాద్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పోలు సంపత్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేసిన వెన్న రాజుకు మండల అధ్యక్ష పదవి లభించడం పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు లభిస్తుం దని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పార్టీని నమ్ము కుని, పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం శ్రమించే నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వెన్న రాజు ఎన్నో సంవత్స రాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. అలాంటి నాయకుడికి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని, కష్టపడిన వారికి తగిన అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. వెన్న రాజు నాయకత్వంలో హుస్నా బాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుం దని, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని విజయపథంలో నడిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెన్న రాజుకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు

ప్రభుత్వ భూముల్లో... అక్రమ కట్టడాలను నిర్మిస్తే ఉపేక్షించం..

కాప్రా తాసిల్దార్ మతిన్ హెచ్చరిక.

జవహర్ నగర్, జూన్ 22 (నినాదం):

ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను నిర్మిస్తే ఉపేక్షించబోమని వారి భరతం పడతామని కాప్రా తాసిల్దార్ మతిన్ హెచ్చరించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు జరిగాయనే సమాచారం మేరకు కాప్రా తాసిల్దార్ మతిన్ ఆదేశాల మేరకు గిర్దవార్ సత్యనారాయణ సమక్షంలో పలు అక్రమ కట్టడాలను సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ సర్కార్ భూముల్లో అక్రమ కట్టడాలు చేపట్టరాదని, అమాయక ప్రజలు దళారుల మాటలు నమ్మి సర్కారు భూములు కొని మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాయ మాటలు చెప్పి అత్త మామ ఆస్తి కాజేసిన కోడలు...

గద్వాల ప్రతినిధి జూన్ 22 (నినాదం)

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ఆర్.కృష్ణమూర్తి నాగరత్నమ్మకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు, కిరాణా వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు.గత కొన్ని సంవత్సరాల క్రితం ఇద్దరు కుమారులు పెద్ద కోడలు మరణించారు.పెద్ద కుమారుడికి పిల్లలు లేకపోవడంతో చిన్న కుమారుడు కోడలుకి ఇద్దరు సంతానం,చిన్న కోడలు గీత సానుకూలంగా ఉంటూ మాయమాటలు చెప్పిన అత్త మామ ఆస్తి తన కుమారుడు (మనవడు) పేరు పై రాయించుకుని అత్తమామలను బయటకు గెంటేసింది.వృద్ధ దంపతులు ఎక్కడికి వేళ్ళలో దిక్కు తోచనిస్థితిలో వాళ్ళ పెద్ద కుమార్తె దగ్గర కాలం వెళ్ళదిస్తున్నారు.ఇట్టి విషయాన్ని గతంలో జిల్లా కలెక్టర్ దగ్గర విన్నవించుకున్నారు.అయిన న్యాయం జరగలేదని ఈరోజు 2వ సారి ప్రజావాణి లో కలెక్టర్ దగ్గర తన గోడును చెప్పుకున్నారు.ఎలాగైనా సరే మాకు జీవనభృతి కల్పించి మమ్మల్ని ఆదుకునేటట్లు చేయాలని విన్న వించుకున్నారు...

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డిబ్యూరో, జూన్ 22 (నినాదం):

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (జిపీఎం) కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నూతన కార్యాలయం ద్వారా శాఖ కార్యకలాపాల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలిత దేవి .కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్ గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం

మల్హర్, జూన్ 22 (నినాదం):

మండలంలోని చిన్నతుండ్ల గ్రామంలో సర్పంచ్ గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం కానుందని ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం క్రాంతి పేర్కొన్నారు.లబ్ధిదారులతో కలిసి భూమిపూజ నిర్వహించి ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేసుకో వాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సంద ర్భంగా లబ్ధిదా రులు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు , గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది కొరత

- అవస్థలు పడుతున్న రోగులు...
- నిధుల కొరత సకాలంలో అందని వైద్యం

హుజూర్ నగర్ (మఠంపల్లి) జూన్ 22 (నినాదం)

మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా వైద్యసిబ్బంది లేక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. పీహెచ్సీలో వైద్యాధికారి కల్యాణి ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. అయితే దవాఖానలో ఒక డాక్టర్,ఇద్దరు స్టాఫ్ నర్స్ మాత్రమే ఉన్నారని, ఫార్మాసిస్ట్,డాటా ఎంట్రీ ఆపరేటర్, వాచ్మ్యాన్ సిబ్బంది లేక సకాలంలో వైద్యం అందడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో ఉన్న 29 గ్రామ పంచాయతీల్లో 80 వేల జనాభా ఉన్న ఒక్కరే వైద్యురాలు విధులు నిర్వర్తిస్తున్నారని అదనంగా మరో డాక్టర్ ను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అర్ధరాత్రి ఏదైనా ప్రమాదం వస్తే ఇంకా అంతే సంగతులని వెంటనే సరిపడా సిబ్బందిని నియమించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు డాక్టర్ కల్యాణి తెలిపారు.మండలంలో 8 ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయని,ఎనిమిది డాక్టర్లకు ముగ్గురు మాత్రమే ఉన్నారని రోగులు తెలిపారు. అయితే ఉప కేంద్రాలకు సరైన బిల్డింగులు లేక ఉన్న వాటిలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని పేరు చెప్పడం ఇష్టం లేని వైద్యురాలు తెలిపారు.కొన్ని నెలల నుండి పీహెచ్సీకి సంబంధించిన అభివృద్ధి పనుల బిల్లులు మంజూరు కాలేదని తెలుస్తుంది.ఉప ఆరోగ్య కేంద్రంలో అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలని, వైద్య సిబ్బందిని నియమిం చాలని అలాగే ఆరోగ్య కేంద్రాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ సంయుక్త కార్యాచరణ కమిటీ ఏర్పాటు

కాటారం, జూన్ 22 (నినాదం):

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల్లో సర్టిఫికెట్ల నిలుపుదల వంటి సమస్యల పరిష్కారం కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ సంయుక్త కార్యాచరణ కమిటీ (ఎఫ్ఆర్-జేఏసీ) రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అందె అభిలాష్ విశ్వకర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 20 మంది విద్యార్థి ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం పోరాడడం, విద్యార్థుల సర్టిఫికెట్లను వారికి అందజేయించే లా చర్యలు చేపట్టడం కమిటీ ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించినట్లు వెల్లడించారు. కమిటీలో అమ్మ శ్రీరామ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, అందె గిరీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి మరియు అధికార ప్రతినిధిగా, ఎం.డి. బాదేషా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి నాయకులను ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సలహా కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయడం వారి విద్యా, ఉపాధి హక్కులను హరించే చర్యగా అభివర్ణించారు. ఎఫ్ఆర్-జేఏసీ పూర్తిగా విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన స్వచ్ఛమైన విద్యార్థి వేదిక అని, ఎలాంటి రాజకీయ పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, విద్యార్థుల సర్టిఫికెట్లను ఎటువంటి షరతులు లేకుండా అందజేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యా ప్తంగా ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమ కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎఫ్ఆర్-జేఏసీ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరింది.

పేద కుటుంబంలో వెలిగిన సొంతింటి దీపం

- రుద్రగూడెంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం..
- రిబ్బన్ కట్ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చరణ్ సింగ్
- రెండో విడతలో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తాం: మాలోత్ చరణ్ సింగ్.

నల్లబెల్లి,జూన్ 22 (నినాదం):

ఎన్నో ఏళ్లుగా సొంతింటి కలతో ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వరంగా మారుతోందని కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్ అన్నారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన గాదె మల్లారెడ్డి--అనిత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. ఒకప్పుడు గుడిసెల్లో, అద్దె ఇళ్లలో జీవనం సాగించిన కుటుంబాలు నేడు శాశ్వత గృహాల్లో నివసించే అవకాశం పొందుతు న్నాయని పేర్కొన్నారు. రుద్రగూడెంకు రెండో విడత ఇండ్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో రుద్రగూడెం గ్రామానికి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయని చరణ్ సింగ్ వెల్లడించారు. గ్రామంలో ఇంకా ఇళ్లులేని అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి కూడా పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా కృషి జరుగుతోందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో పారద ర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, అవసర మైన పేద కుటుంబాలకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో నివాస సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజాప్రతినిధుల అభినందనలు గాదె మల్లారెడ్డి--అనిత కుటుంబం నూతన గృహంలోకి ప్రవేశించడం గ్రామానికి ఆనందదాయకమని పలువురు నాయకులు పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరిన సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందిస్తూ, వారి జీవితంలో సుఖసంతో షాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కందుల లక్ష్మి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గంధం కుమార్, ఇంది రమ్మ కమిటీ సభ్యుడు లకిడి శివాజీ, మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గద్దల సురేష్, పార్టీ సీనియర్ నాయకులు రఘుసాల హనుమంత్, వక్కల బాలరాజు, అజ్మీర రాజేందర్, గాదె మహేందర్, అజ్మీర రాజు, వక్కల రమేష్, బ్రహ్మం, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై

సమగ్ర నివేదికలు అందించాలి

... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి బ్యూరో, జూన్ 22 (నినాదం):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను శాఖల వారీగా సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును పర్యవేక్షించి, సమీక్షించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి డా. క్రిస్టినా జడ్ చోంగ్తు జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలు తమ పరిధిలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో అలాగే వార్డులు, మున్సిపల్ పట్టణాల్లో నిర్వహించిన గ్రామ సభలు, ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు తదితర కార్యక్ర మాల పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి సోమవారం సాయంత్రంలోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, శాఖల వారీగా థీమ్ ఆధారంగా అమలు చేసిన కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు చేకూరిన ప్రయోజ నాలు, సాధించిన లక్ష్యాలు తదితర అంశా లను నివేదికల్లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. ప్రజా పాలన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నివేదికలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తృతీయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

చింతపల్లి, జూన్ 22(నినాదం)

మండలంలోని వింజమూరు గ్రామ పంచాయతీ పరిధిలో కొలువుదీరిన శ్రీ కలియుగ హరి హర క్షేత్రం తృతీయ వార్షికోత్సవ వేడుకలు నేటి నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడం కోసం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాటు సిద్ధం చేసినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావేటి యాదమ్మ పకీర, ఆలయ కమిటీ చైర్మన్ కావేటి శ్రీనివాస్ లు తెలిపారు.ఈ సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 23వ తేదీ ఉదయం 8 .00 గంటలకు ఆలయాలలో కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి లకు అభిషేకాలు, అలంకరణ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, వాస్తు పూజ, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 9.00 గంటలకు శ్రీ సుదర్శన హోమం, శ్రీ రుద్ర హోమం తదితర విశేష హోమాలు జరగనున్నాయి. అదే రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం, శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణాలను వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటలకు స్వామివారి పల్లకీ సేవను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తృతీయ వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కోరారు.

సుభాష్ చంద్ర బోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) జిల్లా కార్యదర్శి పరగి రాము

మిర్యాలగూడ, జూన్ 22 (నినాదం):

రాష్ట్రంలోబలమైన, ఐక్యమైన, స్వయం సమృద్ధమైన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 87వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏఐఎఫ్‌బీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాతీయవాదం, సామాజిక న్యాయం, లౌకికవాదం, సామాన్య ప్రజల అభివృద్ధి, సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూసీసీ జిల్లా కన్వీనర్ ఎండీ జలీల్ బాబా, ఆదినారా యణ, ఏఐవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ, నాగరాజు, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ నశీర్ బాబా, సమీర్, అంజి, ఏఐఏఎంఎస్ జిల్లా కన్వీనర్ లక్ష్మీదేవి, దుర్గమ్మ, ఏఐఏకేఎస్ జిల్లా నాయకులు మహమ్మద్ గౌస్, రమేష్, చారి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నేతాజీకి నివాళులర్పించారు.

భీమదేవరపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజిరెడ్డి

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

భీమదేవరపల్లి, జూన్ 22 (నినాదం):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీకి కొత్త నాయకుణ్ణి నియమించింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లారం గ్రామానికి చెందిన రాజిరెడ్డిని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండలోని డీసీసీ భవన్‌లో నిర్వహించిన కార్యవర్గ ప్రమాణ స్వీకార సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా రాజిరెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నియామక పత్రం స్వీకరించిన అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి మండల కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు చేర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త అధ్యక్షుడి నియామకంతో భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

ఓపెన్ జిమ్ మరమ్మత్తులు

నినాదం కథనానికి స్పందన

మంచిర్యాల, జూన్ 22(నినాదం):

నస్పూర్ లోని ప్రాణహిత స్టేడియంలో సింగరేణి యాజమాన్యం కార్మికులు, వారి కుటుంబ సభ్యుల వ్యాయామం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. గత కొన్ని నెలల క్రితం అందులోని పరికరాలు పాడైపోయాయి. దీంతో కార్మికులు వారి కుటుంబ సభ్యులు వ్యాయామం కోసం ఇబ్బంది పడ్డారు. సోమవారం నినాదం పత్రికలో జీఎం సార్.. వ్యాయామం చేసేదెలా అనే కథనానికి సింగరేణి అధికారులు వెంటనే స్పందించారు. ఓపెన్ జిమ్ మరమ్మత్తులు చేశారు. దీంతో కార్మికుల కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు.

ఒంటరి మహిళపై కత్తితో దాడి

హుజూర్నగర్, జూన్ 22 (నినాదం):

హుజూర్‌నగర్ మండలం మఠంపల్లి పరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఒంటరిగా ఇంట్లో నిద్రిస్తున్న మహిళపై వ్యక్తి కత్తితో దాడి చేశాడు. బాధితురాలు కోటమ్మ అరవడంతో స్థానికులు రావడంతో నిందితుడు షేక్ బడే మియా కత్తిని అక్కడే వదిలేసి పరారయ్యాడు. గాయపడిన మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు పరారీలో ఉండగా త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఈ ఘటన కలకలం రేపింది.

నాణ్యమైన విత్తనాల కోసం విత్తన మేళా..

గద్వాల ప్రతినిధి జూన్ 22 (నినాదం)

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబా టులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా నిర్వహిస్తున్నామని అగ్రికల్చర్ ఆఫీసర్ రాధా పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 23 నుంచి జూన్ 30 వరకు వడ్డేపల్లి మండలంలోని కొంకల, వడ్డేపల్లి రైతువేదికలలో ఈ విత్తన మేళా కొనసాగనుంది. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 రకాల సన్న వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చ